మన
భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

సోమవారం 12 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 1

సంతోషి మాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో కలశ స్థాపనతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ శ్రీ సత్యసాంబశివుడు, శ్రీ సంతోషిమాత, శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ సంతాన నాగదేవత శ్రీ మానసా దేవి అమ్మవారి మూల మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తెనాలికి చెందిన అన్నలూరు శ్రీహరిబాబు శిష్య బృందం ఆధ్వర్యంలో సంతోషిమాతను శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రణవ పతాకావిష్కరణ, కలశ స్థాపన, మండప ఆరాధన, గణపతి పూజ, కంకన ధారణ, దీక్షా వస్త్రధారణ , శ్రీ చక్ర కుంకుమార్చన పూజలు నిర్వహించారు. చండీ హోమం,రుద్ర హోమం, లలిత హోమం తో పాటు సామూహికంగా సౌందర్యలహరి, శివా నంద లహరి పారాయణం నిర్వహించారు. బ్రాహ్మణ ముత్తయిదువకు సుహాసిని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు సహాయ కార్యదర్శి దేవరశెట్టి సోమయ్య, ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు, బ్రాహ్మం డ్లపల్లి నాగమణి, బోనగిరి నాగ లక్ష్మి, తల్లాడ రమాదేవి, కంచర్ల లీల, కొల్లూరు రత్నమాల, ఓరుగంటి కనకరత్నం భక్తులు బెల్లికిరే సంజయ్, బెజ్జాల అరవిందు ప్రసాద్, అర్చ కులు అశోక్ మిత్రా, రాఘవ చార్యులు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గా దేవి విగ్రహం వద్ద గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ దంపతులు

భానుపురి /సూర్యాపేట కల్చరల్

శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని అమ్మవారి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆదివారం దుర్గామాత విగ్రహం వద్ద 47 వ వార్డు నందు విగ్రహ దాత ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ దంపతులు మొదటి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులు అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృప కటాక్షా లతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. కార్యక్రమంలో 47 వ వార్డు దుర్గా భవాని కమిటీ సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమం లో ప్రజలు భాగస్వాములు కావాలి

భానుపురి/ సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ సాధన దీక్షలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా పిలుపుని చ్చారు. ఆదివారం పట్టణంలోని బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో 59 వ రోజు ఉద్యమ కారులు సామజిక వేత్తలు పాల్గొన్నారు. జాతీయ రహదారి 65 సూర్యా పేట మీదుగా అమరావతి చెన్నైకి వెళ్లాల్సిన రూట్ మార్చే కుట్రలను భగ్నం చేయు టకు ఉద్యమాన్ని ఉదృతం చేయాలని కోరారు.. ఈ దీక్షలో వెలుగు వనిత,చల్లమల్ల నర్సింహ యార్కచర్ల శోభారాణి, బయ్య మల్లికార్జున్, వాసుదేవరావు,సట్టు నాగయ్య ,రవి, పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షకు సంఘీభావంగా రమణాచారి, ధర్మార్జున్ తెలిపారు.

ఆర్యవైశ్యుల ఐక్యతతో ముందుకు వెళ్తాం

భానుపురి/సూర్యాపేట టౌన్

పట్టణంలో ఆర్యవైశ్యుల చైతన్యానికి ఐక్యతతో ముందుకు వెళ్తామని ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రథమ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఆర్యవైశ్య సమస్యల పరిష్కారానికి తమ కార్యవర్గం ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘం నడవాలంటే పట్టణ కమిటీతో పాటు ఆర్యవైశ్యుల సహకారం ముఖ్యం అని అన్నారు. పట్టణంలోని వార్డుల వారీగా ఆర్యవైశ్య జనాభా లెక్కించాలని సూచించారు. ఆర్యవైశ్యుల విద్యార్థుల కొరకు హైదరాబాద్ వాసవి భవన్ లా పట్టణంలో హాస్టల్ నిర్వహించాలని, కర్మకాండ భవనానికి కనీసం ఐదు గంటల స్థలం ఉండేలా చూడాలని, పేద మధ్యతరగతి ఆర్యవైశ్యులకు విద్య వైద్య సౌకర్యం అందించేలా చూడాలని , పట్టణంలో ఆర్యవైశ్యులందరూ ఏకతాటిపై ఉండి సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని పట్టణ కమిటీకి సూచించారు. సంఘ అభివృద్ధికి బ్రాహ్మ0డ్లపల్లి సంతోష్ సూచనతో, 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించగా మరి కొంతమంది స్వచ్ఛందంగా అందిస్తామని ముందుకు వచ్చారని తెలిపారు. అనంతరం సద్దుల బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని ఆర్యవైశ్య పేదలలైన 5 గురికి 1500 రూపాయల నిత్యావసర సరుకులు యామా ప్రభాకర్, వెంపటి రవితేజ, ఉప్పల శ్రవణ్, మనసాని రామ్మూర్తి సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ రామ్మూర్తి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా గుండె పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామ్మూర్తి సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వినూత్న ఆసుపత్రిలో ఆయన ఆధ్వర్యంలో షటిల్ ప్లేయర్లకు ప్రత్యేకంగా ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి జిల్లా నలుమూలల నుండి 60 మంది క్రీడాకారులు హాజరై గుండె పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ, పరీక్షల్లో 60 మందిలో 8 మందికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వారందరినీ ముందస్తుగా గుర్తించడం వల్ల పెద్ద ముప్పు తప్పినట్లయిందని, వారు వెంటనే హైదరాబాద్ లో యాంజియోగ్రామ్ చేయించుకొని సకాలంలో చికిత్స పొందాలని సూచించారు.

-క్రీడాకారులైనా తప్పదు జాగ్రత్త...

షటిల్ వంటి క్రీడలు ఆడేవారు ఫిట్ గా ఉంటారని అనుకుంటాం, కానీ వారిలో కూడా గుండె సమస్యలు బయటపడటం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. అధిక ఒత్తిడి, సరైన నిద్ర లేకపోవడం, జంక్ ఫుడ్, మద్యం, పొగ తాగడం వంటి అలవాట్లే గుండె జబ్బులకు ప్రధాన కారణమని వివరించారు. క్రీడాకారులు, యువత మద్యం, పొగకు దూరంగా ఉండాలని, ప్రతిరోజూ కనీసం 30 నిమి షాల పాటు వ్యాయామం, వాకింగ్ చేయాలని, కొవ్వు పదార్థాలు తగ్గించి పౌష్టికాహారం తీసుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ ఉచిత శిబిరంలో అందరికీ ఈసీజీ, 2డి-ఎకో పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. శిబిరానికి సహకారం అందించిన వినూత్న ఆసుపత్రి యాజమాన్యం నగేష్ ను డాక్టర్ రామ్మూర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ మురళి, వినూత్న ఆసుపత్రి సిబ్బంది, షటల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

భానుపురి /సూర్యాపేట

భక్తులను కరుణించే ఉప్పలమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఉంద్రుగొండ సర్పంచ్ గుడిసె రామకృష్ణ అన్నారు. ఆదివారం శ్రీ లక్ష్మీ నరసింహ హయగ్రీవ సేవా సమితి చకిలం ఫణి కుమార్ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసినటువంటి ఉప్పలమ్మ తల్లి పండుగ పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి ప్రపంచ దేశాలు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. అనంతరంతోటి కార్యకర్తలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉప్పలమ్మ పండగాను కుటుంబ సభ్యులతో జరుపుకోవడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొక్కులు చెల్లించి పూజలు చేశారు.